హైదరాబాద్ వార్త



# మియాపూర్ భూముల ఆక్రమణలో... ప్రధాన ముద్దాయి హెచ్‌ఎండిఏ



మియాపూర్ ప్రభుత్వ భూమిలో నిర్మితమైన ఆకాశహరా మ్యలన్ని అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న వైనం

**-చేతగానితనంతోనే చెలరేగిన అక్రమార్కులు**
**-అస్త్రశస్త్రాలు వదిలేసి అంటకాగిన వైనం**
**-అధికారుల మొద్దు నిద్రతో మొదటికే మోసం**
**-ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన తాజా ఉదంతం**
**-హెచ్‌ఎండిఏ అధికారుల తీరుపై కలెక్టర్ సీరియస్**

**సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త :** హైటెక్‌సిటీ చెంతనేవున్న ప్రభుత్వ భూమిలో నెలల తరబడి అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగినా వారు మాత్రం కళ్లు తెరవలేదు... వేలకోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి రక్షణ బాధ్యతలు చేపట్టిన హెచ్‌ఎండిఏ సిబ్బంది అక్రమార్కులను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు... కబ్జాల విషయమై తామే స్వయంగా స్పందించాల్సిందిపోయి తమకు ఎన్ని ఫిర్యాదులొచ్చినా అధికారులు వాటిని బుట్టదాఖలు చేస్తూ అడిగినవారికి కుంటిసాకులు చెప్పారు... నాలుగు నెలల క్రితం ప్రభాతవార్త దినపత్రికలో 'వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో హెచ్‌ఎండిఏ అధికారుల దొంగాట' అన్న శీర్శికన ప్రధాన కథనం ప్రచురించినా కాకమ్మ కబుర్లు చెబుతూ కాలం వెళ్లబుచ్చారు... గతనెల 24న 'కబ్జారాయుళ్ల కొమ్ముకాస్తున్న హెచ్‌ఎండిఏ' అన్న కథనంతో కాస్త తేరుకున్న అధికారులు ఒక ప్రహసనంగా నిర్మాణాల కూల్చివేతను చేపట్టి బడాబాబులను మాత్రం వదిలేశారు... తాజాగా హెచ్‌ఎండిఏ అధికారుల చేతగానితనాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు వేలాదిమంది అమాయక పేదలను రంగంలోకి దింపి తాము వెనకాలవుంటూ అసలు కథ నడిపించారు... దీంతో మియాపూర్ ఉదంతం భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగావున్న ప్రభుత్వ భూములకు పాకే ప్రమాదం పొంచివుంది.

శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్ జంట సర్వేనెంబర్లు 100,101లలో 545ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ కొందరు అక్రమార్కులు చెప్పిన మాయమాటలు విని గతకొన్ని రోజులుగా అష్టకష్టాలు పడ్డ పేదల విషయం అటుంచితే అదే ప్రభుత్వ భూమిలో అడ్డగోలుగా భారీ భవంతులు నిర్మిస్తున్న బడాబాబుల సంగతేంటన్నది సర్వత్రా వెళ్లువెత్తుతున్న ప్రశ్న. ప్రభుత్వభూమిని ఆనుకొనివున్న ఇతర సర్వేనెంబర్ల పేరిట ఎవరో అనామకులను యజమానులుగా చిత్రీకరించి యధేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటూ ప్రభుత్వ భూమిలోనే ఆకాశహర్మ్యాలు నిరి ్మస్తున్నా ఘనతవహించిన హెచ్‌ఎండిఏ అధికారులకు అవి కనబడ లేదు. తాజాగా వివిధ జిల్లాల నుంచి నిరుపేదలు కొందరి మాయమాటలు నమ్మి వారికి అడిగినంత ఇచ్చేసి ఏకంగా సుప్రీంకోర్టు వివాదంలోవున్న భూమిపైకి రాగా కనీసం ఆదిలోనైనా వారిని గట్టిగా వారించే ప్రయత్నం చేయలేదు.

**అంతా పకడ్బందీ వ్యవహారం...**

మన రిజిస్ట్రేషన్ వ్యవస్థలోవున్న లొసుగులను ఆసరాగా చేసుకొని ఈస్థలం చుట్టూ ఉన్న ప్రైవేటు సర్వేనెంబర్లలో ఏర్పాటైన కాలనీల లేఅవుట్‌లకు బైనెంబర్లు వేస్తూ కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకొని ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇవే స్థలాలకు జిహెచ్‌ఎంసి అధికారులు సైతం అందినకాడికి దండుకుంటూ అనుమతులు మంజూరు చేస్తుండడంతో యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈవిషయమై ప్రభాతవార్త గత రెండు దశాబ్దాలుగా కోకొల్లలుగా కథనాలు వెళ్లడిస్తూనేవున్నా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణాలను కూలగొడుతున్న హెచ్‌ఎండిఏ, రెవెన్యూ అధికారులు వెంటనే హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేస్తామని చెబుతూ ఆతర్వాత అటువైపు చూడటంలేదు. ఇదే అదునుగా కబ్జాదారులు రెచ్చిపోతూ విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం అక్రమార్కుల మాయ మాటలతో మోసపోయి కోర్టు వివాదంలోవున్న ప్రభుత్వ భూమిలోకి తెలియక అడుగుపెట్టిన నిరుపేదలనైతే సమర్ధవంతంగా అవతలికి తరిమేశారుగాని వివిధ శాఖల అధికారుల అండతో ఏకంగా ప్రభుత్వ భూమిలోనే ఆకాశహర్మ్యాలు నిర్మిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న ప్రశ్నపై హెచ్‌ఎండిఏ అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన సమాధానంలేదు.

**గోపన్‌పల్లికీ పాకింది..**

నిన్నటివరకు రాష్ట్రాన్ని కుదిపేసిన మియాపూర్ ప్రభుత్వస్థలాల కబ్జా ఉదంతం నేడు ఫైనాన్షియల్ జిల్లా పక్కనేవున్న గోపన్‌పల్లికి పాకింది. తాజాగా గోపన్‌పల్లి సర్వేనెంబరు 37లో మరికొంతమంది కబ్జాదారులు గుడిసెలు వేస్తుండగా వెంటనే స్పందించిన శేరిలింగంపల్లి తహసిల్దార్ వెంకారెడ్డి తమ సిబ్బందితో సదరు గుడిసెలను తొలగించివేశారు. గుడిసెలకు ఉపయోగించిన సామాగ్రినంతా కాల్చివేసి మరోమారు అటువైపు రాకుండా భద్రతా చర్యలు చేపట్టానని తెలిపారు. కాగా మియాపూర్‌లో ప్రభుత్వ భూములను పరిరక్షిస్తున్న హెచ్‌ఎండిఏ అధికారులు తమవద్ద అవసరమైన అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది ఉండికూడా ప్రభుత్వ భూమిని గాలికి వదిలేశారంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సోమవారం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారని తెలిసింది. ఇప్పటికైనా హెచ్‌ఎండిఏ అధికారులు వేలకోట్ల విలువైన మియాపూర్ ప్రభుత్వభూమిని కాపాడుకునే చర్యలు చేపడుతారా లేదా అన్నది వేచిచూడాలి.

# ఫ్రెండ్లీ పోలీస్‌కు గుడ్ బై

**-రాత్రి 10 : 30 గంటలకు హోటళ్లు, దుకాణాల మూసివేత**
**-వరుస స్నాచింగ్‌లు, నేరాల నియంత్రణకు పోలీసుల చర్యలు**
**-గస్తీ పోలీసులు లాఠీలతో పాటు ఆయుధాలు వెంట తీసుకెళ్లాలని హుకుం**

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** జంట నగరాలలో రాత్రి వేళల్లో వరుసగా జరుగుతున్న స్నాచింగ్‌లతో పాటు ఇతరత్రా నేరాల నివారణకు పోలీసులు దిద్దుబాటు చర్యలు చేబట్టారు. ఫ్రెండ్లీ పోలీస్‌కు గుడ్ బై చెప్పడంతో పాటు రాత్రి పదిన్నర గంటలకు హోటళ్లతో పాటు దుకాణాలు, అన్ని వ్యాపారాల మూసివేతకు ఉన్నతాధికారు లు ఆదేశాలు జారీ చేశారు. రాత్రి వేళల్లో రెచ్చిపోతున్న నేరగాళ్ల భరతం పట్టేందుకు గస్తీ పోలీసులు విధిగా లాఠీలతో పాటు ఆయుధాలను కూడా తమ వెంట తీసుకువెళ్లాలని ఆదేశించారు. నేరగాళ్ల ఎక్కడైనా దాడులకు పాల్పడితే వారిపై కాల్పులకు వెనుకాడవద్దని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో పాటు నేరగాళ్ల కదలికలపై ని ఘా వుంచాలని, పాత నేరగాళ్లపై ఆరా తీయాలని, పరారీలో వున్న నేరస్తుల వివరాలను సేకరించాలని, నాన్ బెయిలబుల్ వారంట్లను కచ్చితంగా అమలు చేయాలని

**అన్ని ప్రాంతాల పోలీసులను ఆదేశించారు.**

హైదరాబాద్‌లో రెండు నెలలుగా వరుసగా జరుగుతున్న స్నాచింగ్‌లు, రౌడీల ఆగడాలు, వారి మధ్య జరుగుతున్న గ్యాంగ్ వార్‌లు, హత్యలు, ప్రతీకారదాడులు ఆ యా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేయసాగాయి. ఇదే సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ తిష్టవేసి నేరాలకు పాల్పడుతున్న కరుడు గట్టిన దొంగల ముఠాలు ఆయా బస్తీల వాసులకు నిదుం లేకుండా చేస్తున్నాయి. వీటిని నివారించేందుకు ఇప్పటి వరకు చేబట్టిన చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వక పో వడంతో కఠిన చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. గడచిన కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో అనేకచోట్ల అర్థరాత్రి వరకు వ్యాపారాలు సాగుతుండడం తెలిసిందే. ము ఖ్యంగా పాత బస్తీ సహా పలుచోట్ల హోటళ్లు తెల్లవారుజాము వరకు తెరిచి వుంటుండడం, ఆ సమయంలో కూడా ప్రజల సందడి వుండడం విదితమే. సరిగ్గా వీటినే నే రగాళ్లు తమకు అనువుగా మలచుకుని స్నాచింగ్‌లతో పాటు చోరీలకు పాల్పడసాగారు. పగటిపూటతో పోలిస్తే రాత్రి వేళలో రహదారులపై వాహనాల రద్దీ తక్కువగా వుండడంతో ఒంటరిగా వెళుతున్న వారిని స్నాచర్లు సులభంగా టార్గెట్ చేస్తూ అందినంత దోచుకుంటున్నారు. ఈ క్రమంలోనే సెల్‌ఫోన్‌ల చోరీలు మొదలుకొని బంగా రు నగల దొంగతనాలు, ప్రతిఘటించిన వారిపై దాడులు, రాత్రి వేళలో ఇళ్లకు వెళ్లే వ్యాపారులపై దాడులు చేస్తూ దోచుకోవడాలు పెరిగిపోయాయి. ఈ తరహా నేరాల ను నివారించేందుకు మొదట రాత్రి పదిన్నర గంటలకు హోటళ్లతో పాటు అన్ని రకాల వ్యాపారాలను మూసి వేయాలని నిర్ణయించిన పోలీసు ఉన్నతాధికారులు ఈ మే రకు మైకేలలో గస్తీ పోలీసు వాహనాల ద్వారా ఆదేశాలు ఇవ్వసాగారు. రాత్రి పది గంటల సమయంలోనే గస్తీ పోలీసులు జీపులు, ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ హె చ్చరికల సైరన్‌లను వినిపిస్తున్నారు. పదిన్నర తరువాత ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు సాగకుండా చూడసాగారు. ముఖ్యంగా తెల్లవారుజాము వరకు కొనసాగే హోటళ్ల విషయంలో పోలీసులు కఠినంగా వుండడం గమనార్హం. పోలీసుల హెచ్చరికలు పనిచేస్తుండడంతో వ్యాపారాలన్నీ రాత్రి పదిన్నర గంటలకు మూతపడుతుండగా మ ద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు 11 గంటలకు మూసి వేస్తున్నారు. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ ప్రాంతాలలో ఎవరైనా పాత నేరగాళ్లు కనిపిస్తే అక్కడికక్కడే అరెస్టు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనుమానిత వ్య క్తుల వేలిముద్రలు తీసుకోవాలని, ఈ వేలిముద్రలు పోలీసు రికార్డులో వుండే పాత నేరగాళ్లు లేదా పరారీలో వున్న నేరగాళ్లతో సరిపోతే వెంటనే అరెస్టు చేయాలని ఆదే శించారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల పోలీసులు గస్తీని ముమ్మరం చేయసాగారు. గస్తీ పోలీసుల్లో కొందరు తప్పనిసరిగా ఆయుధాలను ధరిస్తున్నారు. గస్తీ పో లీసుల పహారా తెల్లవారుజామున ఆరు గంటల వరకు వుండేలా ఆయా ప్రాంతాల అధికారులు జాగ్ర త్తలు తీసుకుంటున్నారు. నైట్ డ్యూటీ ఆఫీసర్లు గస్తీ వ్యవస్థను త నిఖీ చేయసాగారు. ఇదంతా ఎప్పటి నుంచో వున్నా నగరంలో ఇటీవల పెరిగిన నేరాలను దృష్టిలో వుంచుకుని మరింత కచ్చితంగా అమలు చేయసాగారు. ఇక స్నాచింగ్ లతో పాటు ఎలాంటి నేరాలు జరిగినా గస్తీ పోలీసులు, స్థానిక పోలీసులు సమాచారం అందిన ఐదారు నిమిషాలలోనే ఘటనా స్థలికి చేరాలని, నేరగాళ్లు తిరగబడితే వారిపై మొదట లాఠీలు వాడి అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. నేరగాళ్లను బెదరగొట్టేందుకు గాలిలో కాల్పులు జరపాలని, అప్పటికీ వారు లొంగిపోకుంటే వా రి వాహనాల టైర్లపై కాల్పులు జరిపి పట్టుకోవాలని ఆదేశించారు. నగరంలోని గోపాలపురం, సైదాబాద్‌లో స్నాచర్లను పట్టుకునేందుకు పోలీసులు ఈ తరహాలోనే కా ల్పులకు దిగడం గమనార్హం.

# గాంధీ,ఉస్మానియాలలో జూడాల సమ్మె



గాంధీ ఆసుపత్రిలో సమ్మె జరుపుతున్న జూడాలు

**-కొనసాగనున్న అత్యవసర, ఐసియూ సెవలు**
**-వైద్యులతో సూపరింటెండెంట్ అత్యవస సమావేశం**
**-రోగులపై సమ్మె ప్రభావం పడకుండా సూపరింటెండెంట్ చర్యలు**



డాక్టర్‌లకు సూచనలు ఇస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు

**సికింద్రాబాద్, జూన్ 24 ప్రభాతవార్తః** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్‌లు చేపట్టిన ఆందోళనలో భాగంగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రిలలో కూడా ఆందోళన ఉధృతం చేశారు. తమ న్యాయ మైన డిమాండ్‌లను నెరవేర్చాలని జూనియర్ డాక్టర్‌లు సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. తమ డిమాండ్‌లు నెరవేరే వరకు ఆందోళన ఆపేదిలేదని గాంధీ జూని యర్ డాక్టర్‌ల యూనిట్ ప్రెసిడెంట్ ఎం. వంశీకృష్ణ తెలిపారు. సమ్మె జరుపుతున్న ప్పటికి అత్యవసర, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో డ్యూటీలు ఎప్పటిలాగే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అయితే ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డు డ్యూటీలను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు వివరించారు. తమ డిమాండ్‌లలో భాగంగా ఏపీ మెడికల్ స్టూడెంట్స్‌కు ఇస్తున్న 15శాతం రిజర్వేషన్లను తొలగించాలని రెగ్యులర్‌గా తమకు స్టైఫండ్ ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌళిక వసతులతో కూడిన హాస్టళ్లను నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభు త్వ ఆసుపత్రులను తొలగించి, కొత్త భవనాలను నిర్మించాలని డిమాం డ్ చేశారు. ఈనెల 18న సమ్మె నోటీసులు ఇచ్చిన జూనియర్ డాక్టర్‌లు సోమవారం నుంచి సమ్మె బాట పట్టారు. తమ సమస్య లపై ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినప్పటికి ఎలాంటి స్పందన రాని కారణంగా మూడు రోజులుగా నిరసన తెలిపారు. అయినా పట్టించుకో లేదని చెబుతూ సమ్మె చేపట్టారు. తరచు జూని యర్ డాక్టర్‌లపై దాడులు జరుగుతున్నాయని, గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి ప్రతినెల స్టైఫండ్ చెల్లించే విధంగా చర్యలు తీసు కోవాని నినాదాలు చేశారు.

**వైద్యులతో సూపరింటెండెంట్ అత్యవసర సమావేశం**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రులలో జూనియర్ డాక్టర్‌లు సమ్మె చేపట్టిన నేపద్యంలో సికింద్రా బాద్ గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజారావు వైద్యుల తో అత్యవసరంగా సమావేశమ య్యారు. హెచ్ఓ డీలు, ఆర్ఎంఓలు, సీఎంఓలు, ప్రన్సిపాల్‌లతో సమావేశం జరిపారు. జూనియర్ డాక్టర్‌ల సమ్మె ప్రభావం రోగులపై పడకుండా తీసుకోల్సిన చర్యలను వారితో చర్చించారు. వివి ధ కళాశాలలు, ఆసుపత్రులకు ప్రొఫెసర్‌లు, హెచ్ ఓడీల తనిఖీ విధులను రద్దు చేశారు. అధ్యాపకుల హాజరును పర్యవేక్షించడంతో పాటు అత్యవసర పరిస్థితిలో రోగులకు వైద్య సేవలు అందించడం లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపట్టారు.

# అంతర్రాష్ట్ర ముఠాలపై గురిపెట్టిన గన్ను

**-ఎన్‌కౌంటర్ భయం చూపించిన పోలీసులు -అరెస్టయిన చైన్ స్నాచర్లు, సెల్‌ఫోన్ దొంగలు -పరారీ దొంగలకై కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఒంటరిగా వెళ్ళే మహిళలపై దాడి చేసి వారి బంగారంతో పారిపోయే స్నాచర్లు, అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠాలపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఈ క్రమంలో చైన్లు, సెల్‌ఫోన్ స్నాచర్లపై నిఘా పెంచిన పోలీసులు, కాల్పులకు కూడా వెనుకాడటం లేదు. వరుస నేరాలను కట్టడి చేసేందుకు ఎన్‌కౌంటర్ భయం చూపించారు. థార్, చెడ్డీ, భవారియా వంటి అంతర్రాష్ట్ర ముఠాలను, హైవే మీద కాపుగాసే దారి దోపిడీ దొంగలను కట్టడి చేసే క్రమంలో నగర పోలీసులు విజిబుల్ పోలీసింగ్ పద్ధతిని పెంచారు. అర్ధరాత్రి సమయాల్లో రౌడీ షీటర్ల గొడవలతో పాటు, గ్యాంగ్ వార్లు,



మొబైళ్ళు, చైన్ల స్నాచింగులు, ఇళ్ళలో దోపిడీలు, సామాన్యులపై అకస్మాత్తు దాడులు వరుసగా జరుగుతుండడంతో నగర పోలీస్ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. దోపిడీ దొంగలను పట్టుకోవడానికి యాంటీ డెకాయిటీ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. రాత్రుళ్ళు పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వచ్చి తనిఖీలు ముమ్మరం చేశారు. వారాంతరాలైన శుక్ర, శనివారాల్లో వివిధ ప్రాంతాల్లోని విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించారు. వరుస ఎన్‌కౌంటర్లు వంటి కట్టడి చర్యలు చేపట్టి, తెలంగాణ రాష్ట్రం వైపుకి రాకుండా నేరస్థుల్లో భయాన్ని పుట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

**కత్తి చూపించిన దొంగకు గన్ను గురిపెట్టారు:** తాజాగా సైదాబాద్ స్టేషన్ పరిధిలో పోలీసు కాల్పులు మరోసారి కలకలం రేపుతున్నాయి. రెండ్రోజుల క్రితం చిలకలగూడా ప్రాంతంలో రాత్రి సమయంలో సెల్‌ఫోన్ దొంగలను తరుముతూ ఇదే విధంగా కాల్పులు జరిపారు. వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా పాత బస్తీ ప్రాంతంలోని సైదాబాద్‌లో సినీఫక్కీలో రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి చైన్ స్నాచర్లను పట్టుకున్నారు. గత కొద్ది రోజులుగా వరుస చైన్ స్నాచింగులతో చెలరేగిపోతున్న దొంగలపై సైదాబాద్ పోలీసులు కాల్పులు జరిపారు. పాత బస్తీ శంఖేశ్వర్ బజార్ వద్ద చైన్ స్నాచర్‌లు సంచరిస్తున్నట్లు విశ్వసనీయ సమచారం అందుకున్న యాంటీ డెకాయిటీ పోలీసుల బృందం, అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఐతే దొంగల్లో ఒకడు తొలుత ప్రతిఘటిస్తూ పోలీసులపై కత్తితో దాడికి దిగి, వారిని ఎదుర్కోలేక పారిపోయే ప్రయత్నం చేశాడు. అనంతరం బైక్ పై పారిపోయే ప్రయత్నం చేయగా, ఇద్దరు దొంగలనూ వెంటాడుతూ గాల్లో కాల్పులు జరిపి లొంగిపోమని హెచ్చరించారు. చివరికి నిందితులను అరెస్ట్ చేశారు. వారిలో ఒకడి పేరు అమీర్ అని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతడితో పాటు నేరాలు చేసే ముఠా సభ్యులకై గాలింపు చర్యలు చేపట్టారు.

**కాలికి తగిలిన తూటా:**

చైన్ స్నాచింగ్ చేసి బైక్‌పై పారిపోయే దొంగలపై పోలీసులు ఫైరింగ్ జరిపారు. సికింద్రాబాద్ లోని జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో నిందితుడి కాలికి తూటా తగలడంతో గాయపడ్డాడు. సికింద్రాబాద్ ప్రాంతంలోని సిటీలైట్ హోటల్ వద్ద ప్రత్యేక పోలీసుల బృందం తనిఖీలు చేస్తుం డగా గమనించిన చైన్ స్నాచర్లు, తక్షణమే ద్విచక్ర వాహనంపై పారిపోయే ప్రయత్నం చేశారు. వేగం గా వెళ్ళే బండి అదుపు తప్పడంతో, గన్ను గురిపె ట్టిన పోలీసు అధికారి వారి బైక్ వెనుక టైర్‌ను కాల్చే ప్రయత్నంలో బండిమీద కూర్చున్న వాడి కాలికి తూటా తగిలింది. ఇద్దరు నిందితులనూ అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రాథమిక చికి త్స అనంతరం, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సైదాబాద్‌లో ఆగిపోయిన టిజిపిఎస్‌సి పరీక్ష

**సైదాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నియామకం కోసం టిజిపిఎస్‌సి సోమవారం నిర్వహించిన పరీక్ష సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగలేదు. ఉదయం 10 గంటలకే ప్రారంభం కావాల్సిన పోటీ పరీక్ష రెండున్నర గంటల తర్వాత కూడా ప్రారంభం కాలేదు. దీంతో పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అభ్యర్థుల తల్లిదండ్రులు, బంధువులు పరీక్షా కేంద్రం వెలుపల ఆందోళనకు దిగారు. పరీక్షా కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న వారికి మద్దతుగా యువమోర్చా నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో ఆందోళన చేస్తున్న నాయకులను సైదాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

**సాంకేతిక సమస్య..అధికారుల నిర్లక్ష్యం..పరీక్ష రీ షెడ్యూల్**

మాతృశ్రీ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిలిచిపోవడానికి సాంకేతిక సమస్య కారణంగా తెలుస్తుంది. టిఎస్‌పిఎస్‌సి తరపున పరీక్షను నిర్వహిస్తున్న సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తాము పరీక్ష వ్రాయలేకపోయామని అభ్యర్థులు మండిపడుతున్నారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే పరీక్షలకు ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రంలోని కంప్యూటర్లను పరీక్షించి సిద్ధం చేయాల్సి ఉంటుంది. అయితే సదరు సంస్థ ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అభ్యర్థులు వాపోయారు. కాగా అభ్యర్థుల ఆందోళన గురించి తెలుసుకున్న అధికారులు మాతృశ్రీ పరీక్షా కేంద్రంలో పరీక్ష వ్రాయలేని అభ్యర్థులకు పరీక్షను రీ షెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించి ఈ మేరకు వివరాలు వెబ్‌సైట్‌లో పొందు పరిచారు.

# ప్రాణం తీసిన చికెన్ ముక్క



సనుగోముల శ్రీకాంత్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** చికెన్ బిర్యానీ తింటుండగా గొంతులో కోడి మాంసం ముక్క అడ్డు పడి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన కోఠీ ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, రంగారెడ్డి జిల్లా అన్నారం ప్రాంతానికి చెందిన సనుగోముల శ్రీకాంత్ (39), నగరంలోని తన సోదరి ఇంటికి వెళ్ళే క్రమంలో కోఠీలోని ఒక వైన్‌షాపులో మద్యం సేవించి, చికెన్ బిర్యానీ తిన్నాడు. తన సోదరి ఒక విందులో ఉండడం వల్ల ఆలస్యమవుతుందని తెలుసుకున్న శ్రీకాంత్ ఆటోలో స్నేహితుడి ఇంటికి బయలుదేరాడు. కాగా బిర్యానీ తిన్న సమయంలో ఒక చికెన్ ముక్క అతడి గొంతుకలో అడ్డు పడగా, రోడ్డు కుదుపుల్లో ఊపిరాడక ఆటోలోనే కుప్ప కూలిపోయాడు. ఇది గమనించిన ఆటో డ్రైవర్, రోడ్డు పక్కనే అతడిని పడుకోబెట్టి వెళ్ళిపోయాడు. స్థానికులు అందించిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతుడి మొబైల్‌ఫోన్‌లో చివరిగా కాల్‌చేసిన అతడి సోదరికి విషయం చెప్పారు. సీసీ టీవీ ఆధారంగా ఆటో డ్రైవర్‌ను పిలిపించి మాట్లాడగా, మద్యం కారణంగా చనిపోయినట్లు భావించారు. పోస్ట్ మార్టం నిమిత్తం అతడి శవాన్ని ఆసుపత్రికి తరలించగా, గొంతులో మాంసం ముక్క ఇరుక్కోవడం వల్ల ఊపిరాడక చనిపోయినట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా అమ్రపాలి

## -ఈవిడిఎం డైరెక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి రంగనాథ్





**హైదరాబాద్,జూన్ 24,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి) కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని అమ్రపాలి కాట నియమితులయ్యారు. 2010 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె హెచ్‌ఎండీఏలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఇటీవల సెలవుపై వెల్లడంతో ఇంచార్జ్ కమిషనర్‌గా అమ్రపాలికి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా ఆమెను పూర్తిస్థాయి కమిషనర్‌గా నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు కమిషనర్‌గా పనిచేసిన రోనాల్డ్‌రోస్‌ను ఎనర్జీ సెక్రటరీ, ట్రాన్స్‌కో,జెన్‌కోకు బదిలీ అయ్యారు. కాగా అమ్రపాలి విధుల నిర్వాహణలో కఠినంగా ఉంటారని, ఎక్కడా రాజీపడరని, అవతలివాళ్లు ఎలాంటి వారైనా ఆమె చట్టప్రకారం తనపని తానుచేసుకుపోతారన్న పేరు ఉంది. కావున ఆమెను జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా నియమించడంతో అంచనాలు మరింత పెరిగాయి. గతంలో ఉమ్మడి వరంగల్‌లో జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో ఆమె విధినిర్వాహణలో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించడం, అడవులు, గుట్టల్లో ట్రెక్కింగ్ వంటి సాహసోపేతమైన పర్యటనలు చేపట్టడంతో ఆమెకు వరంగల్ ప్రజలకు లేడీ సింగం అనే పేరుపెట్టుకున్నారు. అలాగే జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్‌గా స్నేహ శబరీష్ (ఐఏఎస్), ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి (ఐఏఎస్), ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా –హేమంత్ కేశవ్‌పాటిల్ (ఐఏఎస్), కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా –అపూర్వ చౌహాన్ (ఐఏఎస్), శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా –పి.ఉపేందర్ రెడ్డి (నాన్ క్యాడర్)ను నియమించారు.

**ఈవిడిఎం కమిషనర్‌గా ఎ.వి రంగనాథ్ ..**

జిహెచ్‌ఎంసి ఎన్ఫోర్స్‌మెంట్ ,విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవిడిఎం)కమిషనర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎ.రంగనాథ్ నియమితులయ్యారు. 2006 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన రంగనాథ్ ప్రస్తుతం మల్టీజోన్1 ఐజీగా పనిచేస్తున్నారు. తాజాగా ఆయన్ను తాజాగా ఈవిడిఎం డైరెక్టర్‌గా నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వరంగల్ , నల్గొండ ఎస్పీగా పనిచేయడంతోపాటు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## అల్వాల్‌లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి


జడ్‌సికి వినతి పత్రం అందిస్తున్న దండుగుల వెంకటేష్

**అల్వాల్, జూన్ 24 ప్రభాతవార్త:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అల్వాల్‌లో ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు బిజెపి నేతలు వినతి పత్రం అందచేశారు. బిసి మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దండుగుల వెంకటేష్ నేతృత్వంలోని నేతలు జాయింట్ కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. ప్రతి మండలంలో దానికి సంబంధించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. 13 కిలోమీటర్ల దూరంలోని హైదరాబాద్ జిల్లా పరిధిలోని బేగంపేట్‌లో అల్వాల్‌కు చెందిన కార్యాలయం ఉండడం ఎంత వరకు సమంజసమని తెలిపారు. ఆస్తులు రిజిస్ట్రేషన్ విషయంలో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అల్వాల్‌లో సబ్ రిజిస్ట్రార్ ఏర్పాటుకు తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్ గౌడ్, సాయి, ఆనంద్, సుజాత, ప్రదీప్ పాల్గొన్నారు.

## అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్‌కు తెలంగాణ స్టేట్ పోలీసు సేవా పతకం

**అల్వాల్, జూన్ 24 ప్రభాతవార్త:** అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్‌కు తెలంగాణా స్టేట్ పోలీసు సేవా పతకం లభించింది. శాంతి భద్రతలు పరిరక్షణలో ఉత్తమ సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సేవా పతకాలను అందిస్తుంది. 2007వ బ్యాచ్‌కు చెందిన ఆయన నల్గొండ జిల్లాలోని పలు పోలీసు స్టేషన్‌లులో విధులు నిర్వహించారు. అనంతరం స్పెషల్ సెల్ విభాగంలో 5 సంవత్సరాలు పని చేశారు. సైబారాబాద్ ఎస్‌ఓటిలో సంవత్సరం కాలం పాటు సేవలు అందించడం జరిగింది. ఆరు నెలలుగా అల్వాల్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇన్‌స్పెక్టర్‌కు సేవా పతకం లభించిన నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు.

## కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం


కమ్యూనిటీ హాల్ పనుల కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, స్థానికులు

**నిజాంపేట్, జూన్ 24, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్‌లో రూ. 50లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న కమ్యూనిటీ పనులను సోమవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి మున్సిపల్ ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డి, సూపర్వైజర్ సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

### 100శాతం మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం

**నిజాంపేట్, జూన్ 24, ప్రభాతవార్త**
ప్రగతి నగర్ జెడ్‌పిహెచ్‌ఎస్ గవర్నమెంట్ పాఠశాలలో పదవ తరగతి 10/10 మార్కులు సాధించిన ఎం. అక్షరకు సోమవారం శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయం ప్రగతి నగర్ తరపున సిహెచ్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 10,000 పారితోషకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ జనరల్ సెక్రటరీ ధనరాజ్, జాయింట్ సెక్రటరీ కె.రాములు, కమిటీ సభ్యులు వెంకరెడ్డి, రవీందర్, అమ్మాయితల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రారంభం కాని జిఓ 317 వెబ్ ఆప్షన్స్

**ఎల్బీనగర్, జూన్ 24 ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ గురుకులాల్లో జిఓ 317 అమలులో భాగంగా రీ అలోకేట్ కాబడిన ఉద్యోగులకు వెబ్ ఆప్షన్స్ ఆన్‌లైన్ ప్రక్రియ సోమవారం సాయంత్రం వరకు మొదలు కాకపోవడంతో ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత తమ స్వంత జోన్లకు వెళ్తామన్న వారి కల ఇంకా కార్యరూపం దాల్చడం లేదు. సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుని చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ వాటికి ఎలాగైన ముగింపు పలకాలని నిర్ణయం తీసుకుని పలు చర్యలు చేపట్టింది. దీంతో ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిఓ 317 అమలులో భాగంగా రీ అలోకేట్ కాబడిన ఉద్యోగులకు ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్స్ సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడుతుందని సొసైటీ అధికారులు ముందుగా తమ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి వెబ్ సైట్‌లో ఆప్షన్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అయితే అధికారులు సొసైటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్న సమయానికి వెబ్ ఆప్షన్స్ అందుబాటులోకి రాలేదు.

**కార్యదర్శి బదిలీ..కథ మళ్లీ మొదటికి వచ్చేనా..?**

ప్రభుత్వం సోమవారం చేసిన ఐఏఎస్‌ల బదిలీల్లో సాంఘీక సంక్షేమ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఉన్న సీతాలక్ష్మిని బదిలీ చేస్తూ ఆమె స్థానంలో అలుగు వర్షిణిని కార్యదర్శిగా నియమించారు. సొసైటీలో జిఓ 317 అమలు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అంతేగాక సొసైటీలో సాధారణ బదిలీలు చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో సొసైటీ కార్యదర్శి బదిలీ కావడం ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తుంది. కార్యదర్శి బదిలీతో సొసైటీలో కథ మళ్లీ మొదటికి వస్తుందేమోనని ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు.

### వివేకానందనగర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 24, ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్‌లో సోమవారం జిహెచ్ఎంసి వార్డు ఆఫీస్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. మంజూరు అయిన రోడ్లు, సివరేజ్ లైన్స్ వీలైనంత త్వరలో కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలని కోరారు. ఈ మీటింగ్‌లో వారునడ ఆఫీసర్ వాహిద్ అలీ, ఏఈ ఆశ, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, సీఓ సుజాత, ఎస్ఆర్పి వినాయకాంత్, హార్టికల్చర్ సూపర్వైజర్ దివ్య, వర్క్ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ నరేష్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్‌మెన్ భద్రయ్యలు పాల్గొన్నారు.

## చింతల్ భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ ఆందోళన

-బస్తీవాసులు పెద్దఎత్తున మున్సిపల్ కార్యాలయ ముట్టడి
-30ఏళ్ల ప్రభుత్వస్థలాన్ని ఎలా కబ్జా చేస్తారు : కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి

**కుత్బుల్లాపూర్, జూన్ 24 ప్రభాతవార్త**
గత 30 సంవత్సరాలుగా ప్రజాసంక్షేమం కోసం కాపాడుకుంటూ వస్తున్న భగత్‌సింగ్‌నగర్ సర్వేనెంబరు 155 లోని ప్రభుత్వస్థలాన్ని కబ్జాచేసేందుకు చేస్తున్న కుట్రను అడ్డుకుంటామని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి హెచ్చరించారు. ప్రజావాణిలో భాగంగా గాజులరామారం సర్కిల్ కార్యాలయం ముందు భారీఎత్తున భగత్‌సింగ్‌నగర్ వాసులతో కలిసి ఆందోళన నిర్వహించి ఉపకమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి మాట్లాడుతూ సుమారు 3,500 గజాల స్థలం ఉండగా ప్రస్తుతం 1100గజాల స్థలం వదిలేసి ప్రాహారీగోడ నిర్మించేందుకు గాజులరామారం సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఉపకమిషనర్ మల్లారెడ్డిని భగత్‌సింగ్‌నగర్ బస్తీవాసులు కార్పొరేటర్ రషీదామహ్మద్‌రఫీతో కలిసి నిలదీశారు. స్థానిక స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి, ప్రజాప్రయోజనాలకు సంబంధించి ఉపయోగానికి స్థలం కాపాడామని ప్రస్తుతం నిర్మిస్తున్న నిర్మాణాలకు సంబంధించి 1994లో మొదటిసారి ప్రభుత్వస్థలంపై సర్వే చేశారని, 1997లో మరోసారి సర్వేచేశారని, 2007లో కలెక్టర్ రఘునందన్ హాయంలో తిరిగి సర్వేనిర్వహించి సర్వేనిర్వహించగా అప్పటికే కొద్దిస్థలం కబ్జా అయ్యిందని తెలిపారు. గ్లాండ్ ఫార్మా పరిశ్రమతో చర్చించి సుమారు రూ.లు.4కోట్ల రూపాయలతో పథకాలు రూపొందించినా ప్రభుత్వం దోభీఘాట్ స్థలం



ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించి ఆందోళన చేస్తున్న చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి, బస్తీవాసులు

పేరిట వివాదంలో ఉందని ఆపారని తెలిపారు. ప్రజల అవసరాలకోసం ఉపయోగపడాల్సిన స్థలంలో నిర్మిస్తున్న నిర్మాణానికి సంబందించి 2016నుండి 2023వరకు ఆందోళన చేస్తున్నామని కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి ఆందోళన వ్యక్తంచేశారు. రాత్రికిరాత్రి ప్రభుత్వ అధికారులు నిర్మిస్తున్న నిర్మాణాలకు సంబందించి స్థలానికి సంబందించి ప్రభుత్వ కొలతలు, సర్వే నిదేవికలు, ప్రభుత్వ అనుమతి పేపర్లుకానీ లేకుండా సుమారు 1600 గజాల స్థలాన్ని కబ్జాచేసేందుకు యత్నాలు చేస్తున్నారని ఈస్థలం ఎట్టి పరిస్థితిలో ప్రైవేటు వ్యక్తులకు కబ్జాకాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ నగర్ సంక్షేమ సంఘ మాజీ అధ్యక్షులు అల్లాబకాష్, టిఆర్ఎస్ ఉద్యమకారులు సాంభయ్య, చింతల్ అశోక్, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

-28న సిఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం
-లంబాడీహక్కుల పోరాటసమితి, గిరిజన విద్యార్థిసంఘం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు మంత్రిపదవి కేటాయించాలని లేకుంటే ఈనెల 28న రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాటసమితి, గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ గణేష్ నాయక్, వెంకట్ బంజారా, జివిఎస్ శ్రీనివాస్‌లు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఆరునెలలు గడుస్తున్నాలంబాడీలకు క్యాబినేట్‌లో మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరన్నారు. జివో 33ప్రకారం గిరిజనులకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్లను కొనసాగించాలని 9వషెడ్యూల్‌లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అలాగే గోర్‌బంజారాల ఆరాధ్యదైవమైన సంత్‌శ్రీ సద్గురు సేవాలలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 15)ని సెలవు దినంగా ప్రకటించాలన్నారు. అంతేకాకుండా తండాలను ప్రత్యేక రెవెన్యూగ్రామ పంచాయితీలుగా గుర్తించి ఒక్కొక్క గ్రామ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గణేష్‌నాయక్, వెంకట్ బంజారా, జివిఎస్ శ్రీనివాస్ తదితరులు

పంచాయితీకి 5కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. 28న జరిగే సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా గిరిజన నాయకులు విజయవంతంచేయాలని కోరారు. ఈసమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ మహిళా విభాగం నాయకులు సరోజ, జివిఎస్ మనినాయక్, అచ్చిబాబు, యాదమ్మ, పార్వతి, సుధీర్, మురళి, బన్సిలాల్, దిలీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం డిమాండ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
చెంచు గిరిజన మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌నాయక్, అసోసియేట్ అధ్యక్షులు మోహన్‌సింగ్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్‌లు పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈశ్వరమ్మకు న్యాయం చేయాలని ఎస్సీఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని అందులో భాగంగా కమిషన్ సభ్యుడితో కలిసి ఆమెను పరామర్శించినట్లు తెలిపారు. అంతరించి పోతున్న చెంచు తెగను కాపాడే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని గిరిజనులపై దాడిని నివారించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విష్ణునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్‌టి అడ్వకేట్స్ అసోసియేషన్ లైబ్రరీ ప్రారంభం


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రెసిడెంట్ జికె దేశ్‌పాండె, చిత్రంలో జస్టిస్ లక్ష్మీ నారాయణ తదితరులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
డిఆర్‌టి (డెబిట్స్ రికవరీ ట్రిబ్యూనల్ ) అడ్వకేట్స్ అసోసియేషన్ లైబ్రరీని తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి ప్రారంభించారు. ఈమేరకు సోమవారం అబిడ్స్‌లోని త్రివేణి కాంప్లెక్స్‌లోని డిఆర్‌టి కోర్టులో డిఆర్‌టి 1 ప్రిసైడింగ్ అధికారి గుమ్మడి గోపిచంద్, డిఆర్‌టి2 ప్రిసైడింగ్ అధికారి రామేశ్వర్ గంగారామ్ కోతే సమక్షంలో అనిల్ కుమార్ మెమోరియల్ లైబ్రరీ, లేడీ అడ్వకేట్స్‌రూమ్‌ను ప్రారంభించి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జస్టిస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జూనియర్ లాయర్లకు లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారులు గుమ్మడి గోపిచంద్, రామేశ్వరన గంగారామ్ కోతే, అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ్‌పాండేలు ప్రసంగించారు.

### కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్‌టియు ధర్నా

**చిక్కడపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసింది. ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా దేశకార్మికవర్గం పోరాం చేస్తుంటే స్పందించాల్సిన కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి ముందుకు రావడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తూవుల ధరలు పెరుగుతుంటే ఆదుకోవాలల్సిందిపోయి బాధ్యత నుంచి తప్పుకుని వారిని దోపిడీకి గురిచేస్తున్నారని విమర్శించారు. లేబర్‌కోడ్‌లు అమలులోకి వస్తే కార్మికుల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని, కార్మికులు సంఘం పెట్టే హక్కుకోల్పోతారని, సమ్మె చేసే హక్కు ఉండదనానరు. పోరాడి సాధించుకున్న హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌కు అందించారు. ఆందోళన కార్యక్రమంలో ఐఎఫ్‌టియు గ్రేటర్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అరుణ, మల్లన్న, ఉపాధ్యక్షులు మంగ్ల, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కుమార్, నాయకులు సత్యనారాయణ,సరోజ, లీల,మంజు, శ్రీనివాస్ పాల్గొన్నారు


భారత్ సేవ ఆశ్రమ సంఘ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న స్వామి వెంకటేశ్వర నందా

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 24, ప్రభాతవార్త**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం కూకట్‌పల్లి రైతు బజార్‌లో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫి చేస్తానని మేనిఫెస్టోలో పెటన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారన్నారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి అని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి 2లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సుస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, గాలి బాలాజీ, అరవింద్‌రెడ్డి, అప్పారావు, బాకీ, శివచౌదరి పాల్గొన్నారు

### మేడారం సారాలమ్మ గుంపు ఆదివాసీ గూడెంలో పర్యటించిన ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

**తార్నాక, జూన్ 24 ప్రభాతవార్త :** సమాజానికి దూరంగా అడవుల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసి చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పుతున్న భీమ్ చిల్డ్రన్ హ్యాపినెస్ సెంటర్‌ను ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ సందర్శించారు. అకడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో ఉన్న సారలమ్మ గుంపు ఆదివాసీ గూడెంలో ఆయన పర్యటించారు. ఆదివాసీల సంప్రదాయ నృత్యాలతో రిజిస్ట్రార్‌కు ఘనస్వాగతం పలికారు. ఓ.యూలో చదువుకున్న విద్యార్థులు ఇస్రం సంతోష్, నరేష్, శషిందర్ రెడ్డి, గుణమంతరావు ఇతర మిత్రులతో నాలుగేళ్లుగా ఆదివాసి విద్యార్థుల కోసం స్కూల్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వారికి సమాజం పట్ల ఉన్న భాధ్యతకు నిదర్శనమని అని కొనియాడారు. అనంతరం బిసిహెచ్‌సి నాలుగో వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రొ.లక్ష్మినారాయణ పాల్గొన్నారు. నిర్వాహకులకు వ్యక్తిగతంగా రూ.50వేలను అందజేశారు. చిన్నారులను ప్రోత్సహించి ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహిస్తున్న సంతోష్‌తో పాటు ఆయన బృందాన్ని ఈ సందర్భంగా రిజిస్ట్రార్ అభినందించారు. అదేవిదంగా చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న టీచర్లకు రిజిస్ట్రార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఓ.యూ పరిశోధక విద్యార్థులు, హాజరయ్యారు.

### ఫ్యాన్‌కు ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

**యూసుఫ్‌గూడ, జూన్ 24, ప్రభాతవార్త :**
మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఎస్. యాదగిరిరెడ్డి, విజయలక్ష్మిల కుటుంబం రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటుంది. ఈనెల 23వ తేదీనాడు భార్యభర్తలు వాకింగ్‌కు వెళ్ళి వచ్చారు.పూజా తదితర కార్యక్రమాలను ముగించారు.మధ్యాహ్నం తమ కోడలు కొత్త వాషింగ్ మెషీన్ వచ్చిందని ఫోన్ ద్వారా యాదగిరి రెడ్డికి తెలియజేసింది. దాంతో అతను ఐదో అంతస్థు నుంచి రోడ్డుమీదకు వెళ్ళాడు. అనంతరం దానిని తీసుకుని తిరిగి ఐదో అంతస్థుకు వెళ్ళాడు. ఇంటిముందుకు వచ్చి తన భార్య విజయలక్ష్మిని పిలిచాడు. అయితే ఆమె పలకలేదు. లోపలకు వెళ్ళి చూడగా విజయలక్ష్మి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉంది. చుట్టుపక్కల వారిని పిలిచి ఆమెను కిందకు దింపాడు. అనంతరం వారు 108కి ఫోన్ చేయగా సిబ్బంది వచ్చి పరిశీలించి ఆమె మృతి చెందినట్టు తెలిపారు. చిన్నతనంలోనే ఆమె తల్లిదండ్రులు మృతిచెందారు. దాంతో అనేక ఒత్తిడిలకు గురవుతూ ఉంది. చిన్న విషయాలకే ఒత్తిడికి లోనయ్యేది. కాగా ఆమె మృతికి కారణాలు తెలియరాలేదు. ఇతర కారణాలు గాని, అనుమానాలుగాని లేవంటూ యాదగిరిరెడ్డి మధురానగర్ పోలీసలకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

-సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా డిమాండ్

**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వందల కోట్ల రూపాయల విలువగల భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు చెందవలసిన భూదాన్ భూములను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ సర్వోదయ మండలి 3వ రాష్ట్ర మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భూమిలేని పేదలకు భూములను పంపిణీ చేసేందుకు స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య వినోబా భావే తెలంగాణలో భూస్వాముల నుంచి సేకరించిన భూదాన్ భూములను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్లనే వేలాది ఎకరాల భూములు కబ్జాకు గురైనాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షణమే స్పందించి భూదాన్ యజ్ఞబోర్డును


మండలికి నూతనంగా ఎన్నికైన శంకర్‌నాయక్‌ను అభినందిస్తున్న సయ్యద్ అజీజ్‌పాషా

పునరుద్దరించి, కబ్జాలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని అజీజ్‌పాషా సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సర్వోదయ మండలికి నూతనంగా ఎన్నికైన ఆర్.శంకర్‌నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువగల భూదాన్ భూములను గున్న రాజేందర్‌రెడ్డి అక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ సభలో మండలి రాష్ట్ర నేతలు గిరి ప్రసాద్, మునీరుద్దీన్, షేక్ మహమూద్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి..

**నిజాంపేట్, జూన్ 24, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఏఐటియుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్రప్రకాష్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని, గతవారం రోజుల కిందట గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు అందరం చూశామని అన్నారు. అలాగే మున్సిపల్‌లో కొంత అవినీతి జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. వీటితో పాటు వారి సెలవు దినాలపైన చర్చించారు. ఈ సంవత్సరం వర్షాకాలం మొదలైందని కానీ ఇప్పటి వరకు కార్మికులకు, ఉద్యోగులకు ఎలాంటి రెయిన్‌కోట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. వెంటనే కార్మికులకు కావాల్సిన రెయిన్‌కోట్, నూనె డబ్బాలు, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, టార్చ్‌లైట్లు తదితర సామాగ్రితో కూడిన కిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటియుసి అధ్యక్షులు ఆశీ యాదయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు : ఆకుల సతీష్

**నిజాంపేట్, జూన్ 24, ప్రభాతవార్త**
ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారు అంటూ సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నందు ఆకుల సతీష్ అక్రమ నిర్మాణాలపై అడిషనల్ కలెక్టర్ విజేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ 134లో మూడు ఎకరాల్లో విస్తరించిన ఎర్రకుంట చెరవు కలదని, ఈ చెరువు నందు కబ్జా చేయడానికి 2020 నుంచే ప్రయత్నాలు చేసిన కొందరికి ప్రస్తుతం ఉనసన ఎమ్మార్వో తప్పుడు సర్వే నెంబర్ 49,య 135 చూపిసూనత చెరువు ఎఫ్‌టిఎల్ / బఫర్ జోన్‌లో నిర్మాణాన్ని అనుమతులు ఇచ్చారన్నారు. తరువాత ఫిర్యాదులపై హెచ్ఎండిఏ ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. పూర్తి ఆధారాలతో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని, వారం రోజుల్లో చర్యలు తీసుకోకుంటే ఎర్రకుంట చెరువులో టెంటు వేసి ధర్నా చేయడమే కాకుండా మిగిలిన చెరువు భూమిని పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, ఓబీసీ మచ్చ, ప్రధాన కార్యదర్శి ముఖేష్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైన్ షాప్ పర్మిట్ రూంను తొలగించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** అంబర్‌పేటలోని రఘునాథ్‌నగర్‌లోగల ఒక వైన్‌షాప్ వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం అంబర్‌పేటలో స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూం ఏర్పాటు చేయడంతో టేబుల్స్, చైర్స్ వేసి జనతా బార్‌లాగా నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. వైన్ షాపు వల్ల శబ్దాలు, దూమపాన పొగ, మూత్ర దుర్వాసన వస్తున్నదని, దీంతో పిల్లలు, వృద్దులు, మహిళలు ఇబ్బందులకు, అనారోగ్యానికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే హైదరాబాద్ జిల్లా కలెక్టర్, కాచిగూడ అబ్కారి అధికారులు జోక్యం చేసుకుని పర్మిట్ రూంను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

### తొలుపునూరి కృష్ణగౌడ్‌ను అభినందించిన విహెచ్


కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొలుపునూరి కృష్ణగౌడ్‌ను అభినందిస్తున్న హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఎల్లప్పుడూ లభిస్తుందని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం బాగ్‌అంబర్‌పేటలోని వి.హనుమంతరావు నివాసంలో ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా తొలుపునూరి కృష్ణగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విహెచ్‌కు తన నియామక పత్రం చూపించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు అందుకున్నారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో అధిక ప్రాధాన్యత లభిస్తుందని, పార్టీ పదవులు పొందిన నేతలు పార్టీ అభివృద్ధికి మరింత పనిచేయాలని కోరారు. తొలుపునూరి కృష్ణగౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు,ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కష్టపడి, వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, లేబర్ బోర్డు మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణం, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మణ్, సత్తిబాబు, పంజాల వెంకట్‌గౌడ్, కిషోర్‌కుమార్, దిలీప్ నేత, గడ్డం శశిగౌడ్, నరేష్, విజయ్‌కుమార్, జితేందం నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగదీశ్వర్‌గౌడ్


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జగదీశ్వర్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 24, ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలని వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇలానే అందుబాటులో ఉంటూ, ఆరోగ్యకరమైన జీవితంతో, నీ ప్రతి అడుగు ప్రజలకు మంచి జరిగేలా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని వి.జగదీశ్వర్‌గౌడ్‌కు సూచించారు.

### సుఖమంచి కోటేశ్వరరావుకు కృష్ణప్రసాద్ స్మారక రంగస్థల పురస్కారం

**హైదరాబాద్ జూన్ 24, ప్రభాతవార్త :**
జులై 21వ తేది విజయవాడలో ప్రముఖ నాటక దర్శక ప్రయోక్త సినీ రచయిత శ్రీ సుఖమంచి కోటేశ్వరరావుకు '25వ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక రంగస్థల పురస్కార' ప్రదానోత్సవం జరగనుంది. తంగిరాల మెమోరియల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవం శ్రీ తంగిరాల చక్రవర్తి షష్టిపూర్తి మహోత్సవం; తంగిరాల కృష్ణప్రసాద్ 90వ జయంతి, 25వ వర్ధంతి పురస్కరించుకొని 25 మంది ప్రముఖులకు సత్కారాలు ఉంటాయి. ఈ సభకు మాజీ ఎం.పి. శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రముఖ కవి నవులూరి రమేష్‌బాబు, చింతా వెంకటేశ్వర్లు, పొత్తూరి సుబ్బారావు, చలపాక ప్రకాష్, తంగిరాల కుటుంబ సభ్యులు, డా॥ పూర్ణచంద్రరావు, డా॥ కోనా వీరబ్రహ్మం తదితరులు హాజరు కానున్నారు. ఈ సభను ట్రస్ట్ చైర్‌పర్సన్ కెవిఎన్‌ఎల్ ప్రసన్నకుమారి నిర్వహిస్తున్నారు.

## వచ్చే కేంద్రబడ్జెట్‌లో బిసిలకు రూ.2లక్షల కోట్లు కేటాయించాలి

-జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, గుజ్జసత్యం తదితరులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
వచ్చేకేంద్రబడ్జెట్‌లో బిసిల విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజికాభివృద్ధికి రెండులక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు సోమవారం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చే స్తుందని అన్నారు. ఈసంవత్సరంకేంద్ర బడ్జెట్‌లో 45లక్షల 90వేలకోట్లు కేటాయిస్తే బిసిలకు 2000 కోట్లు కేటాయిస్తే ఏమూలకు సరిపోతుందని కావున వచ్చేబడ్జెట్‌లోనైనా బిసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు 2లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసం దర్భంగా జాతీయ బిసిసంక్షేమసంఘం దక్షిణ భారతదేశ సెక్రటరీగా సూర్యనారాయణను నియమిస్తూ కృష్ణయ్య ని యామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కోలాజనార్ధన్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్ నేత, మట్టజయంతి, కె.శివమ్మ, జక్కుల వంశీకృష్ణ, నిఖిల్ పటేల్, పర్వతాలు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన వారికి ఇళ్లు కేటాయించాలని ఆర్డీవోకు వినతి

**బేగంపేట జూన్ 24, ప్రభాతవార్త**
సనత్‌నగర్ నియోజకవర్గం లో గత పది సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి అయిన ఇళ్లను కేటాయించకుండా నిర్లక్ష్యంగా వదిలి వేసారని,వెంటనే అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేయాలని ,ఇతర ప్రభుత్వ భూ సమస్యలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,సనత్‌నగర్ నియోజకవర్గం బీ జే పీ నాయకులు మర్రి శశిధరరెడ్డి సోమవారం సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్ సింగ్ ను కల్సి వినతిపత్రం అందజేసారు.నియోజకవర్గంలోని కస్తూర్బా నగర్, ఎన్‌బీటీ నగర్, ఓల్డ్‌పాటిగడ్డ,బండమైసమ్మ నగర్,బ్రాహ్మణవాడీ, సీసీ నగర్,న్యూబోయిగూడా,తదితర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యి అర్హులైన పేదవారి సర్వే కూడా జరిగిందని,కానీ పేదవారికి మాత్రం ఇళ్లు కేటాయించకుండా అప్పటి మంత్రి తలసాని జాప్యం చేసారని,వారికి వెంటనే పాత సర్వే ప్రకారం ఇళ్లను కేటాయించాలని వినతి పత్రం అందించారు.దీంతో పాటు బన్సీలాల్‌పేట డివిజన్ నీలం బాలయ్య దొడ్డి ప్రాంతంలో కొందరు తప్పుడు పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూమిని వారి భూమిగా పేర్కొంటూ అక్కడ నివాసం ఉండే వారిని ఖాళీ చేయించే ప్రయత్నం తో పాటు ఆ స్థలాన్ని కబ్జా చేయాలనుకునే ప్రయత్నాన్ని తాను అడ్డుకొని న్యాయ పోరాటం చేసి అది ప్రభుత్వ స్థలం అని నిరూపించి అక్కడ ప్రభుత్వ స్థలం అంటూ బోర్డు ఏర్పాటు చేయించామని వివరించారు.ప్రస్తుతం కొందరు అధికార పార్టీకి చెందిన వారు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని,ఆర్డీవోకు మర్రి వివరించారు.

## ఉప్పల్‌లో గాంధీ విగ్రహ పనులు ప్రారంభం



గాంధీ విగ్రహం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు

**ఉప్పల్, జూన్ 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో మహాత్మగాంధీ విగ్రహం ఏర్పాటు పనులను సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లాంచనంగా ప్రారంభించారు. భారత యువజన సంఘం అధ్యక్షుడు బజారు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, బజారు జగన్‌గౌడ్, మేకల హనుమంతరెడ్డి, బజారు మురళీకృష్ణగౌడ్, గోనె అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లో గతంలో గాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలోనే కొత్త విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గాంధీ విగ్రహం పేరు ఉప్పల్ ప్రాంత ప్రజలకు సుపరిచయం అని, రోడ్డుకు ఇబ్బంది లేకుండా వెనక్కి జరిగి కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు. ఉప్పల్‌లోని భారత యువజన సంఘానికి ఎంతో పేరు ఉందని, యూత్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని సూచించారు. పక్షం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకల మధుసూధన్‌రెడ్డి, షేక్ మున్నా, ముశ్యం శ్రీనివాస్, పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, ఎం.రాజవర్ధన్‌గుప్త, సుధాకర్‌శెట్టి, రంగ భాస్కర్‌గౌడ్,ఏసూరి యాదగిరి, జెట్ట కిషోర్, ఆకుల మహేందర్, బన్నాల ప్రవీణ, యూత్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, చంద్రకాంత్, శ్రవణ్, హరికృష్ణ, లింగాల ఐలేష్, జి.ఐలేష్, యువకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ధ్వజారోహణం చేస్తున్న పండితులు

**ఎల్.బి.నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** గడ్డి అన్నారం డివిజన్ లలిత నగర్ లోని శ్రీ రామా సమేత శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆరు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు మొదలుపెట్టారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం గరుడహోమము, ద్వజరోహనము, భక్తులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ పూర నరసింహ గుప్తా, మాజీ ఛైర్మన్ సూరిసెట్టి వీరేశం, బచ్చు సత్య నారాయణ, వైస్ ఛైర్మెన్ పాల్తి శ్రీనివాస్, కోశాధికారి రమేష్ మార్గం, సలహాదారులు దేవర లింగారెడ్డి, మాజీ ఛైర్మెన్ చిదర నాగేందర్, ప్రొద్దుటూరి కుమారస్వామి, వక్కలంక శ్రీనివాస్ రావు, ఏం.సత్య నారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ జడ్‌సిగా హేమంత్ కేశవ్ పాటిల్

**ఎల్.బి.నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్ నియామకమయ్యారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ సెక్రటరీ ఉత్తర్వుల మేరకు హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ ను హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాలనీల్లో రోడ్లపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు ఇబ్బందులకు గురవుతున్న స్థానిక ప్రజలు



ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు

**మలక్‌పేట, జూన్ 24 ప్రభాతవార్త:** ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలో రోడ్డుపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో రోడ్డుపై నీరు ప్రవహిస్తుండడంతో దుర్గంధం వెదజల్లడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



కళాకారులను సన్మానిస్తున్న గజం నర్సింగ్‌రావు తదితరులు

**మలక్‌పేట, జూన్ 24 ప్రభాతవార్త:** దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ అధ్యక్షుడు గజం నర్సింగ్‌రావు పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని జాతీయ దివ్యాంగుల పార్కులో ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసెబుల్డ్ (ఫెడ్), వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న భరత్ కళా ప్రదర్శన ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, సకలాంగులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. దివ్యాంగులు వ్యాపార పారిశ్రామిక రంగాల్లో రాణించడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహద పడుతున్నాయన్నారు. దివ్యాంగులు ఆర్థికంగా ఎదగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అనంతరం పలువురు కళాకారులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు. ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గంగారాం, చెరుకు నాగభూషణం, దీపక్, యాదగిరి, బాలకృష్ణ, జ్యోతి, అమ్మ, ధనుంజయ్, దివ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారానికి కృషి : జోనల్ కమిషనర్ వెంకన్న




ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న

**మలక్‌పేట, జూన్ 24 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జీ హెచ్ యం సీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ టీ. వెంకన్న తెలిపారు. జోనల్ కమిషనర్ వెంకన్న పర్యవేక్షణ లో సోమవారం చాంద్రాయణ గుట్ట నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించిన ఈ కార్యక్రమం లో సంతోష్ నగర్ సర్కిల్ కు చెందిన ఆస్తిపన్ను సమస్యలపై 2, పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్ విద్యుత్ స్తంభం సమస్యలకు సంబంధించిన మొత్తం 4 ఫిర్యాదులందాయి. ఈ సందర్బంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ... స్థానిక ప్రజా సమ స్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన ఈ కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల సమన్వయంతో తక్షణ పరిష్కారానికి చర్య లు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్ శైలజ, డిప్యూటీ డైరెక్టర్ (యూబిడి) అమీనా బీ, డిప్యూటీ డైరెక్టర్ ( వెటర్నరీ) డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ జోనల్ సిటీ ప్లానర్ శ్యాం కుమార్, ఎలక్ట్రికల్ ఇంచార్జ్ ఈఈ రామారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయం మరింత అభివృద్ధి



రేకుల షెడ్డు పనులు పరిశీలిస్తున్న చైర్మన్ నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** దాతల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. దేవాలయ ఆవరణలోని కోనేరు, దేవస్థానం ప్రధాన ప్రహరీ మధ్య దాతల సహకారంతో నిర్మిస్తున్న రేకుల షెడ్డు పనులను సోమవారం పాలక మండలి సభ్యులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ముద్ద కళ్యాణ్, చీర తిరుమలేష్, గూడూరు మధుసూధన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్ గౌడ్, మేకల యాదగిరి, సురేందర్‌రెడ్డి, కిరణ్ కుమార్ గుప్తా, చేగోని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు, సిపిఎం నాయకుల ధర్నా

**సరూర్‌నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికుల సమస ్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాలాపూర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ మేరకు సిఐటియు నాయకులు కార్పొరేషన్ కార్మికులతో కలిసి కార్పొరేషన్ ముందు ప్రదర్శన నిర్వహించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ కార్మికుల సమస ్యలను పరిష్కరించకపోతే త్వరలో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం వారు కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, సిపిఎం నాయకులు యాదయ్య, కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, నర్సింహ, ఈశ్వరమ్మ, మల్లమ్మ, సరిత, సుధ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## శివసాయినగర్‌లో రామోజీరావు సంస్మరణ సభ

**సరూర్‌నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ శివసాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్బంగా హాజరైన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు పాలపర్తి విజయలక్ష్మి తదితరులు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బలరామకృష్ణ, పప్పు శ్యామ్ కుమార్, వెంకట కృష్ణారావు, సంతోష్‌రెడ్డి, దామోదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ హయగ్రీవ హోమం

**ఎల్.బి.నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** శ్రీలక్ష్మీ హయగ్రీవహోమం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య భక్తుశ్రద్ధలతో నిర్వహించారు. గడ్డి అన్నారం డివిజన్ శ్రీ కోదండరాంనగర్‌లోని శ్రీ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవ రోజైన సోమవారం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిచినేపల్లి లక్ష్మీనరసింహారావు, సెక్రటరీ గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి నరసింహ, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, నారాయణమూర్తి, లక్ష్మణ రావు, రామకృష్ణయ్య, జగన్మోహన్ రెడ్డి, పాల్తి శ్రీనివాస్, ఎస్టీ చారి, సత్య నారాయణమూర్తి, సూర్యనారాయణరెడ్డి, మురళీధరచార్యులు, ఆలయ ప్రధాన పూజారి కారంపూడి వెంకట వరదాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి : కార్పొరేటర్ సాలం షాహిద్

**మలక్‌పేట, జూన్ 24 ప్రభాతవార్త:** పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని చావుని డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్ పేర్కొన్నారు. చావునిలో జిహెచ్ ఎంసి అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో గత కొంతకాలంగా అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నూతనంగా అభివృద్ధి పనులు చేపట్టడదానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ పీర్‌సింగ్, ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ సిఐగా లక్ష్మి మాధవి బాధ్యతలు

**ఉప్పల్, జూన్ 24 ప్రభాతవార్త :** ఉప్పల్ ట్రాఫిక్ సిఐగా లక్ష్మి మాధవి సోమవా రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డిని సైబర్ క్రైంకు బదిలీ చేసి ఆయన స్థానంలో సిపి ఆఫీసులోని సిటిసిలో పనిచేస్తున్న లక్ష్మిమాధవిని ఉప్పల్ ట్రాఫిక్ సిఐగా నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ లక్ష్మి మాధవి మాట్లాడుతూ ఉప్పల్‌లో ట్రాఫిక్ నియం త్రణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కాగా లక్ష్మిమాధవి గతంలో వికారాబాద్‌లో ఎస్ఐగా పనిచేశారు. నగరంలోని అనేక ప్రాంతంలో పనిచేసి ఉప్పల్ ట్రాఫిక్ సిఐగా నియమితులైయ్యారు. కొత్త సిఐ లక్ష్మి మాధవిని పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌పై కలెక్టర్‌కు అవిశ్వాసం లేఖ



కలెక్టర్‌కు అవిశ్వాసం లేఖను అందజేస్తున్న బిజెపి కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిపై పలువురు కార్పొరేటర్లు అవిశ్వాసం ప్రకటిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖను అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌కు తరలివెళ్ళిన బిజెపి కార్పొరేటర్లు రాత్లావత్ నీలా రవినాయక్, మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రావత్ రవినాయక్, వేముల నర్సింహ, కొండ్రు గౌరీ శంకర్, ఎర్ల మల్లేష్ ముదిరాజ్‌లతోపాటు కాంగ్రెస్‌కు చెందిన గజ్జెల రాంచందర్‌లు కలెక్టర్ శశాంక ను కలిసి అవిశ్వాసం లేఖను అందజేశారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి పై అవిశ్వాసం ప్రకటిస్తూ బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కలిపి మొత్తం 31 మంది లేఖలో సంతకాలు చేసినట్లు సమాచారం. అయితే అవిశ్వాసం ప్రకటించిన కార్పొరేటర్లు లేఖను మాత్రం బహిర్గతం చేయకపోవడం గమనార్హం.

## వ్యాపార రంగంలో రాణించాలి : ఉప్పల




ఇంపాక్ట్ బిజినెస్ నెట్‌వర్క్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల తదితరులు

**వనస్థలిపురం, జూన్ 24 ప్రభాతవార్త :** ఎస్‌వైఎన్ గ్రాండ్ హోటల్ వనస్థలి పురంలో జరిగిన ఇంపాక్ట్ బిజినెస్ నెట్‌వర్క్ ఆల్ ఈజ్ వెల్ ఎల్‌బినగర్ చాప్టర్ నందకిషోర్ ఆధ్వర్యంలో ఎలవెట్ యువర్ బిజినెస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## టికెఆర్ కాలేజీ క్యాంపస్‌ను సందర్శించిన పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ



గోవులను పరిశీలిస్తున్న ద్వారకామాయి పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీ వల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన మీర్‌పేట్ శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి, శ్రీదత్త సిద్ధాంత ఆదికర్త పూజ ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ సోమవారం మీర్‌పేట్ మేడిబావిలోని టికెఆర్ కాలేజీని సందర్శిం చారు. ఈ సందర్భంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి గోపాలకృష్ణానంద స్వామీజీకి స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం స్వామీజీ కాలేజీలోని ప్రతిష్టాత్మక ఆధునిక లైబ్రరీని అదే విధంగా డెయిరీ ఫాంను సందర్శించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి ఆధ ్వర ్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను స్వామీజీ తెలుసుకున్నారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకు పైగా విద్యా రంగ అభివృద్ధికి కృషి చేసూ ్తనే మూగ జీవాలకు సైతం సేవలు అందిస్తున్న తీగలను స్వామీజీ

## ఉప్పల్‌లో ప్రజావాణికి అపూర్వ స్పందన



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిఎం సంతోష్‌కుమార్ తదితరులు

**ఉప్పల్, జూన్ 24 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ సర్కిల్‌లోని జలమండలి కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జలమండలి జిఎం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, జె.సతీష్‌కుమార్, మేనేజర్లు సత్యనారాయణ, ఆసిఫ్‌అలీ, పల్లె రవీందర్, వి.సందీప్‌కుమార్, ఎస్.రోహిత్, వేణు గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు. చిలుకానగర్, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ పరిధిలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై పలువురు ఫిర్యాదులు చేశారు. కొత్త పైప్‌లైన్లు వేయాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన సూచించారు. ఉప్పల్ పాత బస్తీలో మురుగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు విన్నవించారు. చిలుకానగర్ ఆదర్శనగర్‌లో మంచినీటి సమస్య పరిష్కరించాలని స్థానిక నేతలు జెల్లి మోహన్, పల్లె నర్సింగ్‌రావు, కొంపల్లి రవీందర్‌లు కోరారు. సోమవారం మొత్తం 15 ఫిర్యాదులు వచ్చాయని, దశలవారిగా వీటిని పరిష్కరిస్తామని జలమండలి జిఎం సంతోష్‌కుమార్ తెలిపారు.

## ఫీజు చెల్లించ లేదని బాధిత విద్యార్థులకు అండగా నిలుస్తా : న్యాయవాది నరేష్

**కుషాయిగూడ, జూన్ 24, ప్రభాతవార్త :** ఫీజుల పేరిట టీసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విద్యా సంస్థలపై న్యాయ పోరాటం చేస్తానని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ సుంకరి నరేష్ పేర్కొన్నారు. అక్రమ ఫీజుల వసూళ్ల పేరిట విద్యార్థులను సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విషయంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లల బంగారు భవిష్యత్తును ఇవ్వాలనుకుంటారని, ఈ క్రమంలోనే మంచి విద్యను అభ్యసించడానికి ప్రైవేట్ స్కూల్లలో చేర్పించాలని అనుకోవడం, ఇదే అదనుగా భావించి నిబంధనలను తుంగలో తొక్కి భారీగా ఫీజులను వసూళ్ల చేస్తున్నాయి. పీజులు చెల్లి ంచని విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా తల్లితండ్రులను ఇబ్బంది పెడుతున్నారని, ఫిర్యాదులపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బాధిత విద్యార్థుల తరుపున వారి సమస్యకు పరిష్కారం చూపే వరకు న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల్లో బాక్స్ డ్రైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మర్రి



ముంపు కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**మల్కాజిగిరి, జూన్ 24 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్‌నగర్ డివిజన్, ఓల్డ్ మిర్జల్ గుడా, శ్రీనివాస్‌నగర్, రాజానగర్, వెంకటాద్రినగర్ పరిసర వరదముంపు లోతట్టుప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. ఆదివారం కురిసిన అకాలవర్షంతో లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి మురుగునీరు చేరి దుర్గంధం వస్తుండడంతో ఇళ్లు వదిలి వెళ్ళిపోతున్న పరిస్థితి నెలకొంది. మీర్జాల్‌గుడా నుండి రాజశ్రీనివాస్‌నగర్‌లో బాక్స్ డ్రెయిన్ పనులు జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అసంపూర్ణంగా ఉన్న బాక్స్‌డ్రైన్‌ను, చెత్త వ్యర్ధాలు, చెట్టుకొమ్మలు, విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం ఉన్న రాకపోవదంవంటి సమస్యలను చూసి చలించి అక్కడికక్కడే కార్పొరేటర్ బస్తికాలనీ వాసులతో కలిసి ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. జిహెచ్‌ఎంసి అధికారులకి ముందస్తుగా పర్యటన వివరాలను తెలిపిన సెలవులపై వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో పలు మార్లు మల్కాజిగిరి నియోజకవర్గం పరిదిలో ప్రతి సమస్యల పరిష్కారం కోసం జిహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ నుండి కింది స్థాయి అధికారులు వరుకు ఎన్ని వినతులు ఇచ్చిన ఫలితం శూన్యమని కాలనీవాసులు పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే ఎన్ని వినతులు ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యం అలసత్వం మమ్మల్ని తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టడమే ప్రజాపరిపాలన అని తెలంగాణ సీఎంను ప్రశ్నించారు. దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై అధికారులు చర్యలకు ఉపక్రమించకపోతే నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 24 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ లోని మధురపురి కాలనీలో సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మధురపురి కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, కాంట్రాక్టర్ శ్రీశైలం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ టిఎక్స్ ఆసుపత్రి క్యాంటీన్‌లో కమిషనర్ తనిఖీలు

### అపరిశుభ్రంగా వంటశాల : రూ.50వేల జరిమానా



ఉప్పల్ టిఎక్స్ ఆసుపత్రి క్యాంటీన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**ఉప్పల్, జూన్ 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని టిఎక్స్ ఆసుపత్రిలో సోమవారం ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులు ఆధ్వర్యంలో పలువురు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిఎక్స్ అసుపత్రి వంటగది అపరిశుభ్రంగా ఉందని, వంటగదిలో వెంటిలేషన్ సరిగ్గాలేదని తెలిపారు. ఆసుపత్రులు, లాడ్జీలు, హాస్టల్స్, టిఫిన్ సెంటర్‌లలో నిత్యం తనిఖీలు చేపడుతామని తెలిపారు. శానిటేషన్ డిఇ చందన, శానిటరీ సూపర్‌వైజర్లు రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌లు ఇక నుంచి తనిఖీలు చేస్తారని తెలిపారు. టిఎక్స్ ఆసుపత్రికి రూ.50వేల జరిమానా విధించినట్లు తెలిపారు. పారిశుధ్య నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, చెత్త ఆటోరిక్షాలకు ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వేడి చేసిన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగదారులకు ఇవ్వాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : దర్పల్లి



కళ్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎల్‌బినగర్‌కు చెందిన రంగా లక్ష్మి కూతురు వివాహ సందర్భంగా కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఒక లక్ష 116 రూపాయల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.